క్లుప్తంగా

నేడు నామినేషన్ల ఉపసంహరణ

దేవరకొండ : దేవరకొండ అసెంబ్లీ స్థానానికి ఈనెల 3వ తేది నుండి 10 వరకు మొత్తం 18మంది అభ్యర్థులు 37 సెట్ల నామినేషన్లు దాఖలు చేయగా సోమవారం అధికారులు చేపట్టిన స్క్రూట్నీలో వివిధ కారణాలతో ఐదు నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. బుధవారం నామినేషన్ల ఉపసంహరణ అనంతరం దేవరకొండ ఎన్నికల బరిలో ఎంతమంది అభ్యర్థులు ఉండనున్నారో తేలనుంది. ఉపసంహరణ అనంతరం పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా ఖరారు కానుంది. ఎన్నికల నిర్వహణకు గాను అధికార యంత్రాంగం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఎన్నికల నేపథ్యంలో జిల్లా అధికారుల సూచనల మేరకు ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టినట్లు సంబంధిత అధికారులు పేర్కొంటున్నారు.

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

మిర్యాలగూడ : జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకులు సైనికుల్లా పనిచేసి ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు గెలుపునకు కృషి చేయాలని మాడుగులపల్లి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య అన్నారు. మంగళవారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ . కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మోసిన్‌అలీ, పీఏసీఎస్ ఛైర్మన్ జెర్రిపోతుల రాములుగౌడ్, నాయకులు నవీన్‌రెడ్డి, పోకల రాజు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలి

అడవిదేవులపల్లి : రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి, అభివృద్ధి ప్రదాత భాస్కర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీనునాయక్, స్థానిక సర్పంచ్ కుర్ర సుజాత, మొల్కచర్ల ఎంపీటీసీ కుర్ర కాంతి, మాజీ ఎంపీటీసీ కుర్ర పూల్‌సింగ్‌లు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. మండలంలోని బంగారికుంటతండాలో ఇంటింటి ప్రచారం నిర్వహించి భాస్కర్‌రావును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు నేనావత్ శ్రీను, నాయకులు రవి, రంగా, శ్రీను, లక్ష్మణ్, బాలు, బాలాజీనాయక్, నరేఫ్, శంకర్, సురేష్, స్వామి పాల్గొన్నారు.

శివాలయాల్లో భక్తుల పూజలు



పూజలు నిర్వహిస్తున్న మున్సిపల్ ఛైర్మన్ భార్గవ్ దంపతులు

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని శివాలయం, చైతన్యనగర్ శ్రీ శ్రీ ఉమామహేశ్వర స్వామి టెంపుల్‌లో మంగళవారం కార్తీక మాసం సందర్భంగా మహిళలు ఆయా ఆలయాల్లో ప్రత్యేక పూజలను నిర్వహించారు. మహిళలు తెల్లవారు ఝాము నుంచి ఆలయాలకు చేరుకోని కార్తీక దీపాలను వెలిగించారు. మెయిన్ బజారులో గల శివాలయంలో మున్సిపల్ ఛైర్మన్ తిరునగరు భార్గవ్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ తిరునగరు నాగలక్ష్మిభార్గవ్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్ఛరణ మధ్య స్వామివారిక పూజలు, అభిషేకాలను నిర్వహించారు.

మద్యం పట్టివేత

కట్టంగూర్ : మండలంలోని కురుమర్తి గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన బీరు బాటిళ్లను మంగళవారం జిల్లా ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సీజ్ చేసి కేసు నమోదు చేశారు. నల్లగొండలోని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ శంభుప్రసాద్ కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పటికీ కట్టంగూర్ మండలంలోని కురుమర్తి గ్రామంలో అక్రమంగా మద్యం నిల్వ చేశారనే విశ్వసనీయ సమాచారం మేరకు ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది గ్రామంలో మంగళవారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా ఇద్దరు వ్యక్తుల నుంచి రూ.21,287 విలువైన 131 బీరు బాటిళ్లు స్వాధీనం చేసుకున్నామని అధికారులు వెల్లడించారు. బీరు బాటిళ్లను నిల్వ ఉంచిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. తనిఖీల్లో ఏఈఎస్ కిషన్‌నాయక్, సీఐ శ్రీనివాస్‌నాయక్, ఎస్ఐ శివకృష్ణ, సిబ్బంది శేఖర్‌రెడ్డి, బ్రహ్మం, రమేష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన

చండూరు : పౌరులకు రాజ్యాంగం కల్పించిన గొప్ప వరం ఓటు హక్కు అని సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ ఛైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు అన్నారు. మంగళవారం చండూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యర్థులు ఎవరైనా నచ్చకపోతే నోటాకు ఓటేయాలన్నారు. ఎవరైనా ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినట్లయితే సీ విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నరసింహ, చండూర్ డిప్యూటీ తహసీల్దార్ వరప్రసాద్ పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి



రాళ్లవాగుతండాలో బీఆర్ఎస్ అభ్యర్థి భాస్కర్‌రావుకు తిలకం దిద్ది హారతి ఇస్తున్న మహిళలు



ప్రచారానికి భారీగా హాజరైన ప్రజలు

- మిర్యాలగూడ బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు

మిర్యాలగూడ : నియోజకవర్గంలో పల్లెపల్లెన జరిగిన అభివృద్ధిని చూసి మరోసారి బీఆర్ఎస్ అభ్యర్థిగా తనను ఆదరించాలని భాస్కర్‌రావు అన్నారు. మంగళవారం దామరచర్ల మండలంలోని కొండ్రపోల్, రాళ్లవాగుతండా, పార్థునాయక్‌తండా, బాండావత్‌తండా తదితర గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం తండాలను గ్రామపంచాయతీలుగా చేసి వాటికి ప్రత్యేక నిధులను కేటాయించి అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లిందన్నారు. తాగునీటికి ఇబ్బందులు పడుతున్న తండాల్లో గిరిజనుల కోసం మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీటిని అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఆంగోతు లలితహాతీరాం నాయక్, నారాయణరెడ్డి ఉన్నారు.

ప్రజలతో మమేకమవుతూ..

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్ రావు గెలుపు కోసం ఆయన తనయుడు, బీఆర్ఎస్ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ దామరచర్ల మండలం కొండ్రపోలు, రాళ్లవాగుతండా తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఆయా గ్రామాల్లో చిన్నా పెద్దా అనే తేడా లేకుండా ప్రజలందరితో మమేకమవుతూ గ్రామాల్లో, తండాల్లో జరిగిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు గురించి వివరించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భాస్కర్‌రావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు



మిర్యాలగూడ : దామరచర్లలో ప్రచారం నిర్వహిస్తున్న నల్లమోతు సిద్ధార్థ

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం



కాంగ్రెస్‌లో చేరిన వారితో బీఎల్ఆర్

మిర్యాలగూడ : డిసెంబర్ 3న వెలువడే తెలంగాణ అసెంబ్లీ ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను కై వసం చేసుకొని అధికారంలోకి రావడం ఖాయమని డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్, మిర్యాలగూడ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డిలు అన్నారు. మంగళవారం పట్టణంలోని పలు వార్డుల్లో ప్రచారం నిర్వహించి వారు మాట్లాడారు. అనంతరం పలు వార్డులకు సంబంధించిన వివిధ పార్టీల కార్యకర్తలు, నాయకులు వారి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. నాయకులు అర్జున్, వేణు గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్, రామకృష్ణ ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ స్కీంలకు ఆకర్షితులై ఆయా పార్టీలకు చెందిన కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరుతున్నారని ఆ పార్టీ మిర్యాలగూడ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ముల్కలకాల్వ, గోగువారిగూడెం గ్రామాల నుంచి, పట్టణం నుంచి, వేములపల్లి మండలం నుంచి సుమారు 2వేల మంది బీఆర్ఎస్ కార్యకర్తలు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్జున్, శ్రీనివాస్, సైదులు, సైదాచారి, మహ్మద్‌సలీం, సైదులు, జగ్గారెడ్డి, కొండా జోష్, అమరారపు శ్రీను, వెంకన్న, శ్రీనివాస్‌రెడ్డి, సతీష్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మునుగోడు : మండలంలోని పులిపలుపుల గ్రామానికి చెందిన గోపనబోయిన కిరణ్ మృతి చెందడంతో ఆయన అంత్యక్రియలకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు దోటి నారాయణ మంగళవారం రూ. 20వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటయ్య, అంజయ్య, గణేశ్, చిలువేరు లింగయ్య పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక

నకిరేకల్ : ఇటీవల నల్లగొండలోని మేకల అభినవ్ స్టేడియంలో నిర్వహించిన డివిజన్ స్థాయి అథ్లెటిక్స్ 100 మీటర్ల పరుగు పందెంలో నకిరేకల్‌లోని జెడ్పీ హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న కే.సాయిచరణ్ ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యాడని ఆ పాఠశాల హెచ్ఎం.కే.రాములు, పీఈటీ రాపోలు శైలజ తెలిపారు. సాయి చరణ్‌ను పాఠశాల అధ్యాపకులు అభినందించారు.

'బీఎల్ఆర్ అవాస్తవాలు మాట్లాడడం సరికాదు'

మిర్యాలగూడ : పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంటే కాంగ్రెస్ అభ్యర్థి బీఎల్ఆర్ మాత్రం ప్రభుత్వ పథకాలు అమలుకావడం లేదంటూ ప్రజలకు అవాస్తవాలు చెబుతున్నారని రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ తిరునగరు భార్గవ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు అన్నభీమోజు నాగార్జునచారిలు అన్నారు. మంగళవారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీఎల్ఆర్ ఇటీవల లోకల్ ఛానెల్‌లో మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందడంలేదని ఆరోపించారు.

బహుజన రాజ్యాన్ని స్థాపించాలి

హాలియా : తెలంగాణలో 90శాతం ఉన్న బహుజనుల రాజ్యాన్ని స్థాపించాలని ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థి మామిడి సైదయ్య అన్నారు. మండలంలోని రామడుగు గ్రామ పరిధిలోని వీటీ పాలెం గ్రామంలో ఆయన గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టార్చిలైట్ గుర్తుకు ఓటేసి ప్రజలు గెలిపించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రవి మహారాజ్, గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మాలధారులకు నిత్యాన్నదానం ప్రారంభం



హాలియా : స్వాములకు అన్నదానం నిర్వహిస్తున్న దాత పాండురంగారెడ్డి




అయ్యప్ప పూజలో జ్యోతి ప్రజల్వన చేస్తున్న గురుస్వామి కొమ్ము శ్రీనివాస్

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని బండి కన్వెన్షన్‌లో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేది నుంచి డిసెంబరు 13 వరకు నిర్వహించే నిత్యాన్నదాన కార్యక్రమాన్ని 35వ వార్డు కౌన్సిలర్, అయ్యప్ప గురుస్వామి కొమ్ము శ్రీనివాస్ మంగళారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు గురుస్వాములు మాట్లాడుతూ అయ్యప్ప, ఆంజనేయ, భవాని, శివ, దత్తాత్రేయ, లక్ష్మితిరుపతమ్మలతో పాటు వివిధ మాలధరణస్వాములకు 41 రోజుల పాటు ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా నిత్యఅన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మాలధారణ స్వాములు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు ఇటిక్యాల సైదులు, బండి యాదగిరిరెడ్డి, మంత్రాల రుణాల్‌రెడ్డి, రవినాయక్, గార్లపాటి శేఖర్ రెడ్డి, దైద కాశయ్య, శౌలతో పాటు పలువురు అయ్యప్ప, స్వాములు పాల్గొన్నారు.

హాలియా : కార్తీక మాసోత్సవం సందర్భంగా అయ్యప్ప మాల ధరించిన స్వాములకు 11 రోజుల పాటు నిత్యాన్నదానం చేయనున్నట్లు బుసిరెడ్డి ఫౌండేషన్ ఛైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. అఖిల భారత అయ్యప్ప సేవా సంఘం గురుస్వామి మోహన్‌రావు ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని సీతారామచంద్ర, హనుమాన్ ఆలయ ప్రాంగణంలో మాలధరించిన అయ్యప్ప స్వాములకు దాత బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలధరించిన స్వాములు మధ్యాహ్నం భిక్ష కోసం ఎవ్వరూ ఇబ్బందులు పడకూడదనే బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యాన్నదానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి మోహన్‌రావు, తిరుమలగిరి సాగర్ మండల వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్‌రెడ్డి, రామాలయం పూజారీ వెంటాచారి, రాజయ్య, రేపాల వెంకన్న, లింగస్వామి, అనుముల కోటేష్, గజ్జెల శివానందరెడ్డి, నాగార్జున రెడ్డి, జింకల యాదయ్య, మధు, నరేందర్‌రెడ్డి, స్వాములు తదితరులు పాల్గొన్నారు.

'బంతిపూలు' పుస్తకం ఆవిష్కరణ

చండూరు : కథలు విద్యార్థుల్లో విలువలను పెంపొందించడమే కాకుండా వారి జీవితాలను తీర్చిదిద్దుతాయని చండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎడ్ల భిక్షం అన్నారు. మంగళవారం బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాల సాహితీవేత్త ఆంగ్ల ఉపాధ్యాయుడు బుచ్చిరెడ్డి రాసిన 'బంతిపూలు' అనే బాలల కథల పుస్తకాన్ని పిల్లలతో ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుంచే కథలను చదవడం వల్ల విద్యార్థుల్లో క్రమశిక్షణ అలవడుతుందన్నారు. రచయిత బుచ్చిరెడ్డి మాట్లాడుతూ భవిష్యత్‌లో మంచి పౌరులుగా ఎదిగేందుకు కథలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ఉపాధ్యాయురాలు జి.అలివేలు, మమత, వాసంతి, సైదులు, వెంకటేశ్వర్లు, నరసింహారెడ్డి , నరసింహారావు నాగశ్రీ ,విజయలక్ష్మి, భార్గవి, సోఫియా, సరిత, యాదయ్య, లియాకత్ అలీ, సుధాకర్‌రెడ్డి, సునీత, శైలజ, రేణుక, డాన్స్ మాస్టర్ స్వామి పాల్గొన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న విద్యార్థినులు

దర్వేశిపురం ఆలయం వద్ద భక్తుల సందడి

కనగల్ : భక్తుల పాలిట కొంగు బంగారంగా విరాజిల్లుతున్న దర్వేశిపురం(పర్వతగిరి) శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. మహిళా భక్తులు బోనాలతో వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ అల్లుబెల్లి నర్సింహారెడ్డి, ఈఓ జల్లేపల్లి జయరామయ్య, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

కోమటిరెడ్డి సతీమణి, కూతురు పూజలు

నల్లగొండ ఎమ్మెల్యేగా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందాలని కోరుకుంటూ శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవస్థానం వద్ద కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సతీమణి సబితారెడ్డి, ఆయన కూతురు శ్రీనిధి రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. వారి వెంట కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షుడు రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి, సైదులు తదితరులు ఉన్నారు.

దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలి

నల్లగొండ టౌన్: అర్జాలబావిలో మహిళా కౌన్సిలర్ జేరిపోతుల అశ్విని భాస్కర్‌గౌడ్‌పై దాడికి పాల్పడిన బీఆర్ఎస్ నాయకులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు నకిరేకంటి కాశయ్యగౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం నల్లగొండలోని గౌడ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాసేవలో ఉన్న బీసీ మహిళలపై అగ్రవర్ణాలు దాడికి పాల్పడడాన్ని యావత్తు గౌడ సమాజం తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ఈ సమావేశంలో గౌడ సంఘం కార్యదర్శి ఎరుకల శంకర్‌గౌడ్, కోశాధికారి బండారు గోవర్ధన్‌గౌడ్, నిమ్మల పిచ్చయ్యగౌడ్, నకిరేకంటి లాలయ్యగౌడ్, జేరిపోతుల శంకర్‌గౌడ్, అన్నెబోయిన సత్యనారాయణగౌడ్, గురజా ఎల్లయ్యగౌడ్, వీరమల్ల నాగరాజుగౌడ్, మాదగోని దశరథగౌడ్, జేరిపోతుల సైదులుగౌడ్, లక్ష్మయ్యగౌడ్, వీరయ్యగౌడ్, సురిగి మారయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాలి

- ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీనివాస్

త్రిపురారం : ఎన్నికల్లో ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాలని ఎన్నికల అధికారి శ్రీనివాస్, ఎన్నికల పరిశీలకులు కర్ణణ్ అన్నారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో పోలింగ్ కేంద్రాల్లో వసతులను పరిశీలించి ఎన్నికల సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతి పోలింగ్ కేంద్రాల్లో స్థానికులకు అనుకూలంగా ఉండే విధంగా అన్ని వసతులను కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గాజుల ప్రమీలా, డిప్యూటీ తహసీల్దార్ సైదులు, ఆర్ఐ సైదులు, బీఎల్ఓలు, సిబ్బంది చందు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

కొండమల్లేపల్లి : సాధారణ ఎన్నికల నేపథ్యంలో కొండమల్లేపల్లి మండల పరిధిలో ఏర్పాటు చేసిన వివిధ పోలింగ్ కేంద్రాలను ఎంపీడీఓ బాలరాజు రెడ్డి రెవెన్యూ అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. మండల పరిధి లోని గన్యానాయక్ తండాలో 123, చింతకుంట్ల గ్రామంలోని 131, 132, 133 పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.ఎంపీడీఓ వెంట ఆర్ఐ శ్రీనివాస్‌రెడ్డి, తదితరులున్నారు.



త్రిపురారం : కాపువారి గూడెంలో పోలింగ్ బూత్‌ను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్

కమ్యూనిస్టుల పోరాట ఫలితమే 'ఉపాధి హామీ'



మొల్కపట్నంలో మహిళను ఓటు అభ్యర్థిస్తున్న జూలకంటి రంగారెడ్డి

వేములపల్లి : కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే ఆనాడు యూపీఏ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టం తీసుకొచ్చారని, అలాగే జిల్లా సాగునీటి ప్రాజెక్టుల వచ్చాయని మిర్యాలగూడ సీపీఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని శెట్టిపాలెం, మొల్కపట్నం, రావులపెంట, లక్ష్మీదేవిగూడెం, ఆమనగల్లు గ్రామాల్లో ఆయన వ్యవసాయ కార్మిక సంఘం ఆలిండియా కార్యదర్శి బి. వెంకట్‌తో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి మాట్లాడారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలపై పోరాడే తనకు ఓటు వేసి గెలిపించినట్లయితే అసెంబ్లీలో ముందు వరుసలో కూర్చొని ప్రభుత్వాన్ని మిర్యాలగూడ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ మోసపూరిత మాని ఫెస్టోలను నమ్మి ఓటు వేసినట్లయితే తిరిగి ఐదేండ్లు ఇబ్బందులు పడ్తారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర నాయకుడు డబ్బికార్ మల్లేష్, సీఐటీ యూ నాయకురాలు రమా, పాదూరి గోవర్ధని, పాదూరి శశిధర్‌రెడ్డి, పాల్వాయి రాంరెడ్డి, రాములు, లక్ష్మమ్మ, రొండి శ్రీనివాస్, రెమడాల పరుశురాములు, భిక్షం, పతాని శ్రీను, పోలెబోయిన వరలక్ష్మీ, నాగిరెడ్డి, శీలం కలమ్మ, వల్లమల్ల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మోసపూరిత వాగ్దానాలు నమ్మొద్దు

త్రిపురారం : ఎన్నికల్లో ఓట్ల కోసం బీఆర్ఎస్ పార్టీ చెప్పె మోసపూరిత హామీలను ప్రజలు మరోసారి నమ్మి మోసపోవద్దని నాగార్జున సాగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని సత్యనారాయణపురం, నీలాయి గూడెం, అంజన పల్లి, పాల్తీ తండా, రాగడప, కాపువారి గూడెం, లచ్య తండా, పలుగు తండా, కుంకుడు చెట్టు తండా, పెద్ద తండా, మర్రిగూడెం, బెజ్జికల్ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఆయ మాట్లాడారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, లింగారెడ్డి, ఎంపీపీ అనుముల పాండమ్మ, జెడ్పీటీసీ భారతీ, భాస్కర్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి జైవీర్‌రెడ్డి

గురుకులంలో న్యాయ విజ్ఞాన సదస్సు



విజ్ఞాన సదస్సులో పాల్గొన్న న్యాయమూర్తి

కొండమల్లేపల్లి : మండల పరిధిలోని దంజిలాల్ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్టీ గురుకుల బాలికల విద్యాలయలంలో బాలల దినోత్సవం సందర్భంగా దేవరకొండ ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి రవీందర్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినులకు న్యాయ శాస్త్రంపై క్రిమినల్, సివిల్ కేసులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఇంద్రావతి, దేవరకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉమా మహేశ్వర్, సెక్రటరీ మాడెం రాములు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను గద్దె దింపే రోజులు దగ్గరలోనే

హాలియా : నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదింపే రోజు దగ్గరలోనే ఉన్నాయని ఉస్మానియా యూనివర్సిటీ రిసెర్చ్ కాలర్, నిరుద్యోగుల జేఏసీ నాయకుడు పేర్ల బాలు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నిరుద్యోగ యువత ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల త్యాగాల మీద ఏర్పడ్డ రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు, ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించకుండాయువత ఆశయాలను పూర్తిగా ప్రభుత్వం విస్మరించిందన్నారు. ఒక పక్క ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ చేస్తూనే సాంకేతిక కారణాల పేరుతో పోటీ పరీక్షలు నిర్వహించకుండా వాయిదా వేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొట్టె రమేష్ యాదవ్, నరేష్‌నాయక్, శ్రీనివాస్‌రెడ్డి, కోటి, నాగరాజు, కొండల్, గోపి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఘనంగా బాలల దినోత్సవం

సాక్షి, నెట్ వర్క్ : బాలల దినోత్సవాన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పలు పాఠశాలలో విద్యార్థులు వివిధ వేషధారణలో ఆకట్టుకున్నారు. అలాగే విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీలో ఆధ్వర్యంలోనూ నెహ్రూ జయంతిని నిర్వహించారు.



పెద్దవూర : బట్టుగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీడీపీఓ



మిర్యాలగూడ టౌన్ : జెడ్పీహెచ్ఎస్‌లో..



మిర్యాలగూడ టౌన్ : గాంధీనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో వివిధ వేషధారణలో చిన్నారులు



అడవిదేవులపల్లి : మొల్కచెర్ల ప్రాథమిక పాఠశాలలో..



వేములపల్లి : రావులపెంట పాఠశాలలో..



కొండమల్లేపల్లి : నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఉపాధ్యాయులు



దేవరకొండ : నెహ్రూ విగ్రహానికి పూలమాల వేస్తున్న స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌వీటీ, చిన్నారులు



గుర్రంపోడు : పిట్టలగూడెం జెడ్పీహెచ్ఎస్‌లో..